
ఆకాశంలో, అక్కడక్కడ నల్లటి మేఘాలు తారాడుతున్నాయి. సన్నటి వర్షపు జల్లు ప్రారంభమయ్యింది.

ప్రభాకరం, ఆ చినుకుల్లో తడుచుకుంటూనే యిల్లు చేరుకున్నాడు. పేంటు జేబు వంచి రుమాలు తీసి, మొహం ఒత్తుకుంటూ లోపలికి వచ్చాడు.



''అదేవిటండీ అలా తడుచుకుని వచ్చేశారు? వర్షం తగ్గేవరకూ కాస్సేపు యెక్కడైనా ఆగలేకపోయారా?'' అంటూ తువ్వాలు అందించింది, భార్య యమున.

''పెద్ద వర్షమేం కాదు కదా అని, యెక్కడా ఆగలేదు యమునా'' తల తుడుచు కుంటూ అన్నాడు.

''అలా జల్లు పడుతూ వుంటే పెద్ద వర్షం కాదంటా రేవిటండీ, తొందరగా దుస్తులు మార్చుకోండి జలుబు చేస్తుంది. వేడి కాఫీ తీసుకొస్తానుండండి'' అంటూ వంటగది వైపు చరచరా నడిచింది యమున.

ప్రభాకరం, తనంత తనే మెల్లగా నవ్వుకున్నాడు. యమున ప్రతి చిన్న విషయానికీ కంగారుపడి పోతుందెందుకో... అనుకున్నాడు. షర్టుతీసి స్టాండుకి తగిలించి వచ్చి సోఫాలో కూచున్నాడు.

యమున కాఫీ తెచ్చి అందించింది. కాఫీ చాలా వేడిగా వుంది. వూదుకుని సిప్ చేస్తున్నాడు ప్రభాకరం.

''ఆఫీసుకి వెళ్లినపుడు, గొడుగు తీసుకువెళ్లండీ అని, ఎన్నిసార్లు చెప్పినా మీరు వినిపించు కోరేమండీ'' అంది యమున.

''అదో మోత దండుగ యమునా. నేను గొడుగు తీసుకెళ్లిన రోజు వర్షమే పడదు. అటువంటి పరిస్థితిలో గొడుగు మర్చిపోయే అవకాశం లేకపోలేదు. అందుకే తీసుకెళ్ళను'' నవ్వుతూనే అన్నాడు ప్రభాకరం.

భర్త చెప్పిన సంజాయిషీ విన్నాక యమున మరేమీ అనలేకపోయింది. సన్నగా మందహాసం చేసింది. ''మావయ్య గారి దగ్గర్నించి వుత్తరం వచ్చిందండీ'' అంది టాపిక్ మార్చేస్తూ.

''ఏం రాశారేవిటి? కులాసాయే కదా?''

''చదవండి మీరే...'' వుత్తరం తీసుకొచ్చి అందించింది యమున.

ప్రభాకరం, ఆ వుత్తరాన్ని సాంతం చదివాడు. ప్రస్తుతం రెండో కొడుకు దగ్గరుంటోన్న తండ్రి తన దగ్గరికి వచ్చేయాలనుందంటూ రాస్తున్నారు. స్థూలంగా వుత్తరం సారాంశం అదే.

''చదివారు కదా?''

''వూ...''

''మొన్నమొన్ననేకదండీ యిక్కణ్ణించివెళ్ళారు ? మళ్ళీ యిక్కడికే వచ్చేయాలనుందంటూ రాస్తున్నారేవిటి?'' దీర్ఘం తీసుకుంటూ ప్రశ్నించింది యమున.

ప్రభాకరం కనుబొమలు ముడివడినయ్. సాలోచనగా భార్యకేసి చూశాడు. భార్య అడిగిన ప్రశ్న, చాలా సున్నితమైనది... సునిశితమైనదీను. ఏం చెప్పాలో తృటికాలం అతని వూహకి అందలేదు.

''నువ్వూ చదివావు కదా వుత్తరం. మీ తోడికోడలు సూటిపోటీ మాటలకే ఆయన మానసికంగా వ్యధ చెందుతూ దాపరికం లేకుండా రాశారు నాన్నగారు. ప్రత్యేకించి కారణం అడుగుతావేం?''

యమున మొహంలో, గంభీరత చోటు చేసుకుంది. మావగారు తన మంచితనాన్ని అవకాశంగా తీసుకుంటున్నారేమో ననిపించిందామెకి.

''అంటే నేను మంచిగా వుండడం సౌమ్యంగా ప్రవర్తించడం, నాకు యిక్కట్లు తెచ్చిపెడుతోందన్న మాట? మీ మరదలులా, నేనూ కటువుగా ప్రవర్తించి సూటిపోటీ మాటలతో ఆయన్ని బాధిస్తే సబబుగా వుంటుందా ఏవిటండీ? అప్పుడెవరికి రాస్తారు వుత్తరం'' వుండబట్టలేక అనేసింది యమున.

భార్య అనాలోచితంగా అలా అన్నందుకు, ఆశ్చర్యపోయాడు, ప్రభాకరం. అంతేగాని కోపం తెచ్చుకోలేదు. కోపం తెచ్చుకోవడం వల్ల ప్రయోజనం శూన్యమని అది అశాంతికే హేతువవుతుందని భావించాడు. సన్నగా మందహాసం చేశాడు. ఆ మందహాసంలో అంతులేని సహనం నిక్షిప్తమై వుంది.

''నీ మంచే నీకు యిక్కట్లు తెచ్చిపెడుతోందని యెందుకు అనుకుంటావు యమునా? నీ మంచితనానికి, నీ సహనానికి, నీ మానవతా దృక్పథానికి, యిదో అమూల్యమైన సర్టిఫికేటని యెందుకు భావించవు. ఇది అందరికీ లభ్యమివ్వదు. ఎవరూ అపహరించ లేనిది, కలకాలం యీ ప్రపంచంలో నిలిచేది, యీ సర్టిఫికెటే!'' అన్నాడు మందస్మిత వదనంతో.

భర్త మంచితనం, ఆయన సహనశక్తి, మానవతా దృక్పథం, యమునకి అనుభవైక వేద్యమే. తాను, అప్పుడప్పుడూ తొందరపాటుతో అసంకల్పితంగా తెచ్చుకున్న ఆవేశాన్ని ఆయన చిరుమందహాసంతో, ఓర్పుతో, యిట్టే మాయం చెయ్యగలరని యమునకి తెలుసు. ఇప్పుడూ అదే జరిగింది. ఆమె మొహం లోని అరుణిమ ఛాయలు క్రమంగా అంతరించినై. ''నాకు

తెలుసండీ, మీరు నా కోపాన్ని యిట్టే హరింపజేయ గలరని. ఆ శక్తి, ఆ నైపుణ్యం మీలో వుంది. కాని ఒక్క విషయాన్ని మీరూ ఆలోచించాలి. మన యిరువురి మంచితనాన్ని ఆసరాగా చేసుకుని మనల్ని దోచుకుం టున్నారేమోనండీ'' బేలగా అంది మళ్ళీ.

ఈసారి యమున మాటల్లో విసురూ, విరుపు మచ్చుకయినా ధ్వనించలేదు.

ప్రభాకరం పెదాలపై, సన్నని దరహాసం లాస్యమాడింది. భార్య సామరస్య గుణసంపదకి సంతసించాడు. ఆమెలో పట్టుదల, మొండితనం లేవు గాబట్టే తమ సంసారం సాఫీగా సాగిపోతున్నదని మరోసారి అనుకున్నాడు.

''ఇవ్వాళ, కొత్తగా మాట్లాడుతున్నావేమిటి యమునా? ఆ విధంగా ఎప్పుడూ భావించకు. మనం ఆదరిస్తున్నది మన మనిషినే. నాకు కన్నతండ్రి... నీకు మావగారు. ఆయన మనల్ని దోచుకోవడమేమిటి చెప్పు? ఈ ఆలోచన నీకెలా వచ్చింది? మా అమ్మ, యెట్లానూ ఈ లోకంలో లేదు. సజీవంగా వున్న కన్నతండ్రి నయినా ఆదుకోవడం లేదన్న అపవాదు తెచ్చు కోవడం ఎందుకు చెప్పు? ఈ ప్రపంచంలో మన జీవితాలు అశాశ్వతమైనా, మన మంచీ చెడులే కలకాలం నిలిచిపోతాయి'' అన్నాడు మందహాసంతో.

యమున చిన్నగా నిశ్వాసం వదిలింది. ''ఏ అపవాదయినా వచ్చేది మన ఒక్కరికేనా ఏమిటండీ? మీ

వాళ్ళ చెవులకి వినిపించదు. అసలు వినిపించుకోరు. అదే వ్యత్యాసం- వాళ్ళకి మనకీను.

భర్త సమాధానం యమునని సంతృప్తి పర్చలేదు. ఆయన వెలిబుచ్చిన 'పెద్దకొడుకు' లాజిక్కు బొత్తిగా నచ్చలేదు.

''పెద్దకొడుకు అయినంత మాత్రాన, తల్లిదండ్రుల్ని జీవితాంతం పోషించాలన్న నిబంధన ఎక్కడుందండీ, ఏకైక పుత్రుడైతే, అది వేరే విషయం. కొన్ని కుటుంబాల్లో మనం చూస్తున్నాం కదా- పెద్ద కొడుకు తన వాళ్ళందర్నీ దూరం చేసుకుని స్వార్థపరత్వంతో తన భార్యాపిల్లల్తో స్వతంత్ర జీవితాన్ని సాగిస్తోన్న సంఘటనలు వున్నయ్. వాటి విషయం ఏమంటారు? అప్పుడు మీ 'లాజిక్కు'కి అర్థం ఏమిటి?'' సూటిగా భర్త మొహంలోకి చూస్తూ ప్రశ్నించింది యమున.

ప్రభాకరం బరువుగా ఓ నిట్టూర్పు వదిలాడు.

ప్రభాకరం.

యమున మౌనం దాల్చింది. భర్త వేసిన ప్రశ్నలు ఆమెను ఆలోచింపజేశాయి. నిజమే, అనురాగ బంధాలు, బాంధవ్యాలు లోపించిన నాడు యీ జీవితాలకు అర్థం ఏముంది? అనుకుంది తనలో తనే. అటువంటి రాజీతత్వం ఆమెలోని ప్రత్యేకత.

మరేం మాట్లాడకుండా భర్త ఖాళీ చేసిన కాఫీ కప్పు తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

భార్య, ఆ విషయాన్ని పొడిగించనందుకు సంతోషించాడు ప్రభాకరం. అతనికి తెలుసు- ఆమె చర్చని పొడిగించదని. సన్నగా నవ్వుకున్నాడు. ఆరోజే తండ్రికి వుత్తరం రాశాడు.



# 'ఆత్మీయత'

ముద్దంశెట్టి హనుమంతరావు

నాన్న గారికి, మరో యిద్దరు కొడుకులున్నారు. వాళ్ళు యే చీకూ, చింతా లేకుండా హాయిగా సంసారాలు చేసుకుంటున్నారు. ఏదో యిన్నాళ్ళకి మీ నాన్నగారు మీ తమ్ముడి దగ్గరకు వెళ్ళే సరికి ఆకాశం విరిగిపడిపోతున్నట్టుగా సమస్య తలెత్తింది. మీరంటున్న యీ అపవాదులూ, మంచీచెడులూ వారికి ఆపాదించబడవా? లేక వీటన్నింటికీ వాళ్ళు అతీతులా?'' సీరియస్‌గానే అంది యమున.

భార్య నిశిత పరిశీలనకి ప్రభాకరం ఆశ్చర్యపోలేదు. ఆమె ప్రశ్నలు, సమంజసంగానే వున్నట్టనిపించాయతనికి. కాని, వాటికి సరైన సమాధానాలు ఎప్పుడూ రావని తెలుసు.

''నీ వాదనని కాదన్ను యమునా. నీ ప్రశ్నలలో అసంబద్ధం ఏమీ లేదు. నూటికి నూరుపాళ్ళు నిజం వుంది. కాని ఒక్క విషయాన్ని నువ్వు విస్మరిస్తున్నావు. నేను పెద్దకొడుకుని. నువ్వు పెద్ద కోడలివి. మనకి బాధ్యత వుంది. నా తమ్ముళ్ళా, నిర్లక్ష్యంగా ప్రవర్తించలేని గురుతర కర్తవ్యం వుంది. మనం లేకపోతే వాళ్ళేంజేసేవారో వాళ్ళ బాధ్యత యెట్లా వుండేదో చెప్పలేం గాని మనం మాత్రం బాధ్యత విస్మరించి వారిలా ప్రవర్తించలేం. అయితే వాళ్ళని విమర్శించేవాళ్ళెంతో మంది వున్నారు. ఆ విమర్శ

''అటువంటి వ్యక్తులు లేరని, నేను ఖండించను యమునా. వున్నారు. కాని వాళ్ళని మనుషులుగా యెవ్వరూ గుర్తించరు. మానవతని కాలరాసిన అమానుషులని ఆడిపోసుకుంటారు. మనిషికీ, మనిషికీ మధ్య బాంధవ్యాలు, అనురాగ బంధాలు, అవినాభావ సంబంధాలు లేకపోతే యీ బ్రతుకులెందుకు? ఈ బంధుత్వాలెందుకు? స్వార్థం, మనిషి జీవితంలో ఎటువంటి పరిణామాన్ని తెస్తుంది? ఎంతగా దిగజారుస్తుంది?... యిలాంటి కొన్నిప్రశ్నలు మనలో మనమే వేసుకుని, సమాధానాలుచెప్పుకోవాలి. అప్పుడర్థమవుతుంది జీవిత మరమార్థం'' బాగా వయసు మళ్ళిన అనుభవజ్ఞుడిలా చెప్పుకుపోయాడు

ప్రభాకరం తండ్రి రాజశేఖరం స్కూలు టీచరుగా పన్జేసి, రిటైరయ్యాడు. ముగ్గురు కొడుకుల్నీ బాగా చదివించాడు. ముగ్గురూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ముగ్గురు ప్రయోజకులైన కొడుకులున్న తాను జీవితంలో యెటువంటి సమస్యల్నీ యెదుర్కోవల్సిన రోజు రాదని అప్పట్లో అనుకునే వాడు రాజశేఖరం. కాని భార్య లోకం విడిచి పోయాక ఒంటరితనమే కాదు - సమస్యలూ యెదురయ్యాయి. మనస్తాపాన్ని పెంచినాయి.

పెద్ద కొడుకు ప్రభాకరం రాసిన వుత్తరం చదువుకొని మురిసిపోయడు రాజశేఖరం.

''అన్నయ్య దగ్గరికి వెళ్తావా శంకరం...'' అని రెండో కొడుకుతో చెప్పినప్పుడు అతడి భావాలు యెలా వుంటాయోనని మొహంలోకి చూశాడు రాజశేఖరం ఆ కొడుకు మొహంలో రిలీఫ్ పొందిన అనుభూతే గోచరించింది కాని, పరితాపం ఏ కోశానా

పున్నట్టు కనిపించలేదు.

"వెళ్ళాలనుకుంటే వెళ్ళండి నాన్నగారూ" అన్నాడు శంకరం.

పక్కన కోడలు సరళ అందుకుంది "మీకెప్పుడూ పెద్ద కొడుకు, పెద్ద కోడలు దగ్గరుండాలన్న తాపత్రయమే మావయ్యగారూ! మేమంటే మీ కెందుకో అంత చిన్న చూపు? అటువంటప్పుడు మీరు యిక్కడికి రావడమెందుకూ?" ఘాటైన చురక వేసిందామె.

తమపై నిందలు రాకుండా, యెదురు నిందలు వెయ్యడం, కొందరు స్త్రీలు అవలంబించే రాజకీయ పద్ధతినే సరళ కూడా అమలుపరిచింది.

రాజశేఖరం యేం మాట్లాడలేదు. కోడలి భావ మేమిటో అతనికి అవగతమయింది. ఆమె అలా అన్నం దుకు బాధపడలేదు కాని, అక్కడే వున్న కొడుకు శంకరం యేమీ అననందుకు కుమిలిపోయాడు లోలోన. ఓ నిట్టూర్పు విడిచి, యిక్కణ్ణించి జారు కున్నాడు. ఫలానా రోజు, ఫలానా బండికి వస్తున్నట్టు

ఆప్యాయత కోసమే, ఈ అనుభూతి కోసమే నా రెండో కొడుకు యింట్లో అర్రులు చాచాను. కాని, అది నాకు గగన కుసుమమే అయింది. వయస్సుతో నిమిత్తం లేకుండా, ప్రతి మనిషికీ కావల్సింది కేవలం భుక్తీ భోగాలూ కావమ్మా. ఆప్యాయతతో, అభి మానంతో నిండిన మంచిమాట, మంచి ప్రవర్తనాను. ఇవేనమ్మా మనిషి మనస్సుని రంజింపచేస్తాయి. వుత్సాహాన్నిస్తాయి. బాధల్ని, నిరాశా నిస్పృహల్ని మరి పిస్తాయి. ఈ నిజాన్ని చాలామంది అర్థం చేసుకోరు. మా రెండో అబ్బాయి అకౌంట్స్ ఆఫీసరు. పుష్క లంగా డబ్బు గడిస్తున్నాడు. సర్వభోగాలూ అనుభవిస్తు న్నాడు. కాని యేం లాభం? వాడికి వ్యక్తిత్వం లేదు. భార్య చేతిలో కీలుబొమ్మ. కన్న తండ్రిని ఆత్మీ యతతో పలుకరించని వాడి ఐశ్వర్యం యెందు కమ్మా? వాడి భార్య అనే సూటీ పోటీ మాటలు వింటుంటే, సన్యాసం స్వీకరించడం ఉత్తమం అన్పించింది నాకు. ఇహ, మూడో అబ్బాయి లాయర్ కాని, 'లా'కి విరుద్ధంగా కన్న తండ్రిని పరాయివాడిలా




పెద్ద కొడుక్కి పుత్తరం రాసి పడేశాడు రాజశేఖరం.

** ** **

నిర్ణీతమైన రోజున స్టేషనుకి వెళ్లి తండ్రిని రిసీవ్ చేసుకున్నాడు ప్రభాకరం.

తండ్రీ, కొడుకులు కలిసి యింటికొచ్చారు. రాజశేఖరం, కొడుకుతో పాటు యింట్లో అడుగు పెడుతూ వుంటే యమున చిరునవ్వుతో యెదు రొచ్చింది. "రండి మావయ్యగారూ... ప్రయాణం సుఖంగా సాగిందా?" అంటూ సాదరంగా ఆహ్వా నించింది.

రాజశేఖరం కళ్ళు తృప్తితో మెరిసినయ్. కోడలి మృదు మధురమైన మాటలు ఎంతో సంతృప్తి నిచ్చాయి. అలసటతో, ఆవేదనతో నిండిన అతని హృదయం యెంతో ఉపశమనం పొందింది. మనుమడూ, మనుమరాలూ వచ్చి తాతగారి చెరో చెయ్యి పుచ్చుకుని ఆయన్ని లోపలికి తీసుకొచ్చారు. ఆ క్షణంలో రాజశేఖరం మానసికంగా పొందిన మధు రానుభూతి వర్ణనాతీతం. మనిషికి నిజంగా కావల్సిం దేవిటో ఆ క్షణంలోనే అర్థమయిందతనికి. సోఫాలో కూచుంటూ "అమ్మాయ్ యమునా మీ యింట్లోని ఆప్యాయతా, అభిమానం నాకు కొత్తకాకపోయినా, ఈ రోజు నన్ను మరీ ముగ్ధుణ్ణి చేశాయమ్మా. ఈ

పరిగణిస్తున్నాడు. వాడేమో నానించి యేమీ ఆశిం చడట ... నేనూ వాణ్ణించి యేమీ ఆశించకూడదట. ఇదమ్మా వాడి 'లాజిక్కు'. ఏవిటో అనుకుంటాం కాని, ముసలి కాలంలో యే చీకూ, చింతా లేకుండా కాలం వెళ్లబుచ్చినవాడే ధన్యుడమ్మా" తన మనసులో వున్న బాధంతా వెల్లడించాడు.

యమున హృదయం ద్రవించిపోయింది. ఆయన మనసులో యెంత వ్యథ లేకపోతే, యివన్నీ వెల్లడి చేస్తున్నారు?... అనుకుంది. బరువుగా ఓ నిశ్వాసం వదిలింది.

"ఆ విషయాలన్నీ యింక నెమరు వేసుకోకండి మావయ్య గారూ. లేవండి స్నానం చేద్దురుగాని" అంది యమున.

"అలాగేనమ్మా. చన్నీళ్ళే స్నానం చేస్తాను. వేన్నీళ్ళు వద్దు" అన్నాడు రాజశేఖరం.

రెండో కొడుకు యింట్లో వున్నప్పుడు చన్నీళ్ళు అలవాటు చేసుకున్నారని గ్రహించింది యమున. "ఈ వయస్సులో చన్నీళ్ళేమిటి మావయ్యగారూ? వేన్నీళ్ళు పెట్టే వుంచాను. లేవండి" అంటూ బాత్ రూమ్ కేసి దారితీసింది యమున.

రాజశేఖరం తృప్తిగా నవ్వుకున్నాడు. దుస్తులు మార్చుకుని తువ్వాలు తీసుకుని బాత్ రూమ్ కేసి నడిచాడు.

"వేన్నీళ్ళు బకెట్ తో పెట్టాను మావయ్య గారూ..." అని చెప్పేసి భర్త దగ్గరికి వచ్చేసింది యమున.

ప్రభాకరం భార్య మొహంలోకి చూశాడు. ఆమె మొహంలో ప్రసన్నత ప్రస్ఫుటమౌతుంది.

"యమునా..." ఓరగా చూస్తూ పిల్చాడు.

"ఏవిటంటండీ"

"ఒక విషయం అడుగుతాను. కోపగించుకోవు కదా?"

"అడగండి ... కోపమెందుకొస్తుంది?" చిర్న వ్వుతో అందామె.

"మా నాన్నగారు వస్తానని రాసినప్పుడు, నాతో ఆ రోజు అంతగా వాదించావు. మరిప్పుడేమో, మా నాన్నగారు వచ్చిన తర్వాత, ఆయనతో యెంతో ఆప్యాయంగా మాట్లాడావు. 'ఆత్మీయత' అంటే యిట్లాగే వుంటుందని నిరూపించావు. ఇది, నీ హృద యాంతరంగం నుంచి వచ్చిన ఆత్మీయతేనా? లేక నటనా?" నవ్వుతూనే ప్రశ్నించాడు ప్రభాకరం.

యమున చిన్నబుచ్చుకోలేదు. మెల్లగా నవ్వు కుంది.

"నాకు తెలుసునండీ. మీరీ ప్రశ్న వేస్తారని. అయితే, యిదేం నటన కాదని ఖచ్చితంగా చెబు తున్నాను. త్రికరణ శుద్ధిగా నాలోంచి పుప్పొంగిన ఆత్మీయతే. మనం చూపుతోన్న ఈపాటి ఆప్యా యతకే మావయ్యగారు పొందుతోన్న మానసి కానందాన్ని చూస్తుంటే, నాకు యేదోలా అనిపిస్తోం దండీ. మీరు ఆ రోజు వేసిన ప్రశ్నలన్నీ గుర్తుకొచ్చి నాయ్. ఏదీ శాశ్వతం కాని ఈ ప్రపంచంలో మనిషికి కలకాలం మిగిలేదేవిటో యిప్పుడర్థమౌతోందండీ. అందుకే నాలో సహజంగానే ఈ మార్పు వచ్చేసింది. ఇప్పుడు నాకు ఏమనిపిస్తోందో తెలుసునాండీ?" క్షణం ఆగింది యమున.

"ఏమనిపిస్తోంది యమునా?" భార్య కళ్ళల్లోకి చూస్తూ ఆసక్తిగా అడిగాడు ప్రభాకరం.

"మీ నాన్నగారు మన దగ్గరే వుండిపోవడం శ్రేయస్కరంగా తోస్తోందండీ! ఆయన మరెక్కడికీ వెళ్ళనవసరం లేదు. ఇప్పటికే గాయపడిన ఆయన మనస్సుని కకావికలం చెయ్యొద్దని నా అభిలాష" అంది మందహాసంతో

ప్రభాకరం మొహంలో నిండు పున్నమి వెన్నెల చోటు చేసుకుంది. యమున లాంటి అర్ధాంగి తనకి లభ్యం కావడం తన అదృష్టమనుకున్నాడు.

"యమునా, నిన్నెలా అభినందించాలో నాకు మాటలు దొరకడం లేదు. భర్తకి మంచిపేరుగాని, చెడు పేరుగాని తెచ్చిపెట్టేది భార్యేనని అందుకే అంటారు పెద్దలు. నాకు, ఈ రోజు యెంత ఆనందంగా వుందో తెలుసా?" అంటూ భార్యని గుండెలకు హత్తుకున్నాడు.

ఆ పరిష్వంగంలో అనిర్వచనీయమైన ఆనందం, తృప్తీ నిండి వున్నాయ్. అది అలౌకికమైనది! అందరూ పొందలేనిది!